RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 71 పేజీలు - 08 శనివారం 07 ఫిబ్రవరి 2026

## కాంగ్రెస్ 75 శాతానికి పైగా స్థానాలు గెలుస్తుంది

- ప్రచారంలో మంత్రి దామోదర రాజనర్సింహ

తొలి అక్షరం/రంగారెడ్డి,ఫిబ్రవరి6: తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న క్రమంలో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి ప్రధాన పార్టీలు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ కీలక వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 75 శాతానికి పైగా స్థానాలు గెలుస్తుందని అన్నారు. ప్రచారంలో అమ్మా.. బాగున్నారా.. మా పాలన ఎలా ఉంది.. పథకాలు అందుతున్నాయా.. మీ ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది.. అంటూ... ఓటర్లను మంత్రి దామోదర రాజనర్సింహ పలకరించారు. 14వ వార్డు అభ్యర్థి అందెమోహన్ తరపున ఇంటింటి ప్రచారానికి వచ్చిన ఆయన స్థానిక భవాని మాత ఆలయం దగ్గర రచ్చబండ ఏర్పాటు చేసి మహిళలతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పలువీధుల్లో తిరిగి కాంగ్రెస్ పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. తమ అభ్యర్థి అందెమోహన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు దామోదర రాజనర్సింహ. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో 75శాతానికి పైగా గెలుస్తుందని అన్నారు. తమ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తుందన్నారు.

# నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

- కెసిఆర్‌కు దత్తపుత్రుడిగా మారిన కిషన్ రెడ్డి
- అందుకే కెసిఆర్, కెటిఆర్‌లను కాపడుతున్నాడు
- కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఆదేశించినా పట్టించుకోని కేంద్రం
- ధర్మపురి అర్వింద్‌తో జిల్లాకు ఒరిగింది శూన్యం
- బిజెపి, బిఆర్ఎస్‌లను నమ్ముకుంటే నట్టేట ముంచుతారు
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం
- నిజామాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



తొలి అక్షరం/నిజామాబాద్,ఫిబ్రవరి 6: నిజామా బాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లోని వ్యవసాయం తెలంగాణకే కాదు, దేశానికే ఆదర్శమన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం. మన వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నేను అందరివాడిని. నాకు కులం, మతం లేదు. ఈ జిల్లా గొప్ప నాయకులను అందించింది. మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మిగతా2లో...



## వైభవంగా గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్

- న భూతో న భవిష్యత్తు అన్నట్టు నిర్వహిస్తాం
- గద్దర్ ఆలోచనలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది
- ప్రపంచ ఫిల్మ్ ఇండస్ట్రీ హబ్ గా హైదరాబాద్
- సినిమా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన భట్టి

తొలి అక్షరం/హైదరాబాద్, 6 : వచ్చే ఉగాది రోజున గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించాలని ప్రపంచ ఫిలిం ఇండస్ట్రీ మొత్తం హైదరాబాద్ వైపు తిరిగి చూసేలా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రసాద్ లాబ్స్ లో గద్దర్ ఫిలిం అవార్డుల సందర్భంగా సినిమాల స్క్రీనింగ్ పక్రియ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు. మిగతా2లో...



## అండర్ 19 ప్రపంచకప్ చాంపియన్ భారత్

- ఫైనల్లో భారత్ చేతిలో ఇంగ్లండ్ చిత్తు!
- 100 పరుగుల తేడాతో గెలుపొందిన టీమిండియా
- 411 పరుగులతో భారత జట్టు ఆల్‌టైమ్ రికార్డు

పురుషుల అండర్-19 వన్డే వరల్డ్‌కప్‌లో భారత కుర్రాళ్లు టైటిల్ పట్టేశారు. తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన భారత జట్టుకు ఆరో టైటిల్ కట్టబెట్టారు. ఇంగ్లండ్‌తో ఫైనల్లో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(175) విధ్వంసక శతకంతో విరుచుకుపడగా.. బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. అంబ్రిష్(3-56) విజృంభించగా100 పరుగుల తేడాతో ప్రత్యర్థిని మట్టికరిపించింది. 174కే ఏడు వికెట్లు పడినా.. టెయిలెండర్ ఫాల్క్‌నర్(115) వీరోచిత సెంచరీ బాదినా సరిపోలేదు. కనిష్క్ ఓవర్లో ఖిలాన్ పటేల్ డైవింగ్ క్యాచ్ అందుకోగా ఆరోసారి అండర్-19 ఛాంపియన్‌గా నిలిచింది టీమిండియా.ఇటీవల రైజింగ్ స్టార్స్ ఎమర్జింగ్ ఆసియా కప్, ఆసియా కప్‌లో తేలిపోయిన భారత జట్టు ఏనుగు కుంభస్థలాన్ని కొట్టింది. అజేయంగా అండర్ -19 ప్రపంచకప్ ఫైనల్‌కు దూసుకెళ్లిన టీమిండియా అదిరే ఆటతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసి టైటిల్‌ను ఒడిసిపట్టింది.

## మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ


- ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 6: మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. మిగతా2లో...

## రెపోరేట్‌లో కానరాని మార్పులు

- యధాతథంగా ద్రవ్యపరపతి విధానం
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా



తొలి అక్షరం/ముంబై,ఫిబ్రవరి 6: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. మునుపటి వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. ఈ మేరకు శుక్రవారం ద్రవ్య పరపతి విధాన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం బ్జడెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇది. గత ఏడాది ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది. మిగతా2లో...

# మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

- పన్నుల్లో ప్రజలకు వెసలుబాటు కల్పిస్తాం
- కోతులు, కుక్కల బెడదను నివారిస్తాం
- మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు రామ్



తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 6 : తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. భాజపా విజయం సాధిస్తే పెండింగ్‌లో ఉన్న పన్నుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామన్నారు. అవినీతి రహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని.. అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. మిగతా2లో...

## టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

- శ్రీవారిని దర్శించుకున్నాక వేదాశీర్వచనం



తొలి అక్షరం/తిరుమల,ఫిబ్రవరి 6: తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా సీఎంవో ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సతీసమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుంఠం మిగతా2లో...



## రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

- కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు

తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 6: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల వేళ తమ ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్‌పై, ఆయన వ్యక్తిత్వం మీద రేవంత్ రెడ్డి విషం చిమ్ముతున్నాడని మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి అని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద అని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా మిగతా2లో...

## నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

- కనీస వేతనాల అమలుకు డిమాండ్




తొలి అక్షరం/న్యూఢిల్లీ, 6: కనీస ఛార్జీలు, డ్రైవర్ల పని పరిస్థితులపై ఓలా, ఉబర్, ర్యాపిడో డ్రైవర్లు శనివారందేశవ్యాప్త సమ్మెకు దిగనున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్‌తో పాటు వివిధ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈ సమ్మె నిర్వహిస్తు న్నారు. కనీసం ఆరు గంటల మిగతా2లో...

## ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

- పటిషన్లపై తాజాగా సుప్రీం మరోమారు విచారణ
- మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం



2లో

# నిజామాబాద్ రైతుల పోరాటం ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

మారిందని మండిపడ్డారు. ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా రెండుసార్లు గెలిపించినా.. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. మోదీ మూడు సార్లు ప్రధానమంత్రి అయినా.. నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదు. మోదీ దగ్గర ఎంపీ అర్వింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదని ప్రశ్నించారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులో అవినీతి జరిగిందని భాజపా చెప్పింది. ఆ కేసును సీబీఐకి అప్పగించాం ఏమైంది? కేసీఆర్, కేటీఆర్‌ను ఎప్పుడు అరెస్టు చేస్తారని భాజపాని అడుగుతున్నానని మరోమారు ప్రశ్నించారు. కెసీఆర్, కేటీఆర్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని సీఎం విమర్శించారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి.. కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు.. సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి జరగదని అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్,సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గద్దర్ ఫిలిం అవార్డుల ఫంక్షన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మార్పు కోసం కలలను ఉపయోగించి, ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు గద్దర్ అని ఆయన సేవలను డిప్యూటీ సీఎం కొనియాడారు. అందుకే ప్రజా ప్రభుత్వం ఆయన పేరిట సినిమా అవార్డులను ప్రారంభించింది ఇది రెండవ సంవత్సరం అని వివరించారు. వచ్చే ఉగాది పర్వదినం రోజు ఘనంగా గద్దర్ ఫిలిం అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ద్దర్ చివరి రోజుల్లో వారితో తాను ఎక్కువ కాలం గడిపానని, వారి స్టూడియోలో అనేక ప్రయోగాత్మక పాటలు పాడారని, చివరి రోజుల్లో గద్దర్ రికార్డింగ్ స్టూడియోలో ఎక్కువ రోజులు గడిపారని డిప్యూటీ సీఎం గుర్తు చేసుకున్నారు. తెలుగు సినీ పరిశ్రమలోని అన్ని విభాగాలకు అవార్డులను ఇవ్వబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కేవలం తెలుగు ఇండస్ట్రీకే కాదు భారతదేశంలోని వివిధ భాషలకు హైదరాబాద్ కేంద్రంగా మారాలని ప్రజా ప్రభుత్వం గొప్ప సంకల్పంతో పనిచేస్తుందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉండే వాతావరణ పరిస్థితులు, నిపుణులు, శాంతి భద్రతలు దేశంలోని మరే ఇతర నగరాల్లో లేవని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఉన్న సానుకూల వాతావరణాన్ని ఉపయోగించుకొని హైదరాబాదును ప్రపంచ సినీ కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక బ్లూ ప్రింట్ తయారు చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రితోపాటు, శాఖ మంత్రి వెంకట్ రెడ్డి గారు అందుబాటులో లేరు మీ అందరిని ప్రోత్సహించాల నేది మా అందరి ఏకైక లక్ష్యం అనే సందేశాన్ని మీ అందరికీ తెలియజేయవలసిందిగా తనకు తెలిపారని డిప్యూటీ సీఎం వివరించారు. గద్దర్ ఫిలిం అవార్డుల కార్యక్రమాన్ని ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు మనస్ఫూర్తిగా తీసుకొని బాధ్యతాయుతంగా ముందుకు వెళ్తున్నారని డిప్యూటీ సీఎం అభినందించారు. సినీ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, సినీ కార్మికుల కోసం, సినీ రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేయాలని ఆలోచనలను సైతం దిల్ రాజు తమతో పంచుకుంటున్నారని డిప్యూటీ సీఎం వివరించారు. జూరీ చైర్మన్ మణిశర్మ తెలియని వారు సినీ రంగంలో లేరని, తరతమ బేధాలు లేకుండా,

పారదర్శకంగా సినిమాలు చూడడమే కాదు నిష్పక్షపాతంగా అవార్డుల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టాలనీ చైర్మన్ తో పాటు జూరీ సభ్యులను కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ దిల్ రాజు, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మణిశర్మ, ఎఫ్డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కబ్జాలపై ఉక్కు పాదం మోపడంతో పాటు యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కమలం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు.ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జిలు అశోక్ పర్ణామి, రేఖాశర్మతో కలిసి వికసిత తెలంగాణ.. భాజపా సంకల్ప పత్రం పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రామచందర్ రావు విడుదల చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భాజపాను చూసి భయపడుతున్నాయని అని రామచందర్ రావు అన్నారు. కేంద్రం.. తెలంగాణకు ఏం ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి ఏం ఇచ్చిందో.. జిల్లాల వారీగా చెబుతామని, రేవంత్ రెడ్డి జిల్లాలకు ఏం ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు భాజపా కార్యకర్తలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం, మంచిర్యాలలో పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ దాడులు చేసిందని మండిపడ్డారు. 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , దేవాల యాల రక్షణ,

మహిళల రక్షణ. మున్సిపాలిటీల్లో దోమలు, పందులు, కుక్కలు, కోతుల బెడద నివారణ. సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి కోసం బీజేపీ మేనిఫెస్టో అంటూ రూపకల్పన తొలిసారి తెలంగాణలో అన్ని మున్సిపల్ వార్డుల్లో పోటీ చేస్తున్న బీజేపీ మెజారిటీ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయాలని పార్టీ పట్టుదలతో ఉంది.

60 శాతానికి పైగా మున్సిపాలిటీలు,

కనీసం 5 కార్పొరేషన్లను దక్కించుకోవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కష్టపడుతున్నారు.

బీజేపీ యువ మోర్చాకు ఈ ఎన్నికల్లో ప్రత్యేక టాస్క్ ఇచ్చారు. జెన్-జీ టార్గెట్‌గా

ప్రచారంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశర చేశారు.

# ఫిరాయింపుల వ్యవహారంపై స్పీకర్ విచారణ

**పటిషన్లపై తాజాగా సుప్రీం మరోమారు విచారణ**

**మూడు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 6:** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో తాజాగా జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ పక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు.అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# ఎన్‌కౌంటర్‌లో కామారెడ్డి మావోయిస్ట్ మృతి



**తొలి అక్షరం/నాగపూర్,ఫిబ్రవరి 6:** మహారాష్ట్రలోని గడ్చిరోలిలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. భమ్రాగఢ్ తాలూకా ఫడేవా అటవీప్రాంతంలో గురువారం నుంచి భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. నిన్న ముగ్గురు మావోయిస్టులు మృతి చెందగా, ఇవాళ మరో నలుగురి మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో గడ్చిరోలి డివిజన్ కమిటీ ముఖ్య నేత ప్రభాకర్ ఉన్నట్టు గుర్తించారు. అతడి స్వస్థలం తెలంగాణలోని కామారెడ్డి. మావోయిస్టు ప్రభాకర్‌పై రూ.50లక్షల రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. ఎదురుకాల్పుల్లో ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో సహా పలు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# తెలంగాణలో పవన్ ప్రచారం రద్దు

**తొలి అక్షరం/నల్లగొండ,ఫిబ్రవరి 6:** తెలంగాణలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయ్యింది.. ఆదివారం నల్గొండలో బీజేపీ తరఫున మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పవన్ కల్యాణ్ పాల్గొంటారని ముందే ప్రకటించింది తెలంగాణ బీజేపీ.. అయితే, తాజాగా పవన్ పర్యటన రద్దు అయినట్టు వెల్లడించింది.. ఏపీలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు.. వ్యక్తిగత కారణాలతో పవన్ పర్యటన రద్దయ్యిందని ప్రకటించింది బీజేపీ.. ఇక, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 336 వార్డుల్లో జనసేన పార్టీ తరఫున అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.. ఈ నెల 11వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 336 వార్డుల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్టు పార్టీ ప్రకటించింది.. ఇందుకు సంబంధించి పార్టీ అభ్యర్థుల ః-ఫారమ్‌లు దాఖలు చేయగా, స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను ఆమోదించారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేయనున్నారని పార్టీ వెల్లడించింది..

# రెపోరేట్‌లో కానరాని మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత డిసెంబర్‌లో మరో పావు శాతం తగ్గించింది. దాంతో గత ఏడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.4 శాతం వృద్ధి నమోదవుతుందని ఆర్బీఐ అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికంలో 6.9 శాతం, రెండో త్రైమాసికంలో 7 శాతం వృద్ధి నమోదవ్వొచ్చని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 2.1 శాతంగా ఉండొచ్చని తెలిపింది. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 4 శాతం, రెండో త్రైమాసికంలో 4.2 శాతం ద్రవ్యోల్బణం నమోదు కావచ్చని అర్బీఐ అంచనా వేసింది. కాగా జనవరి చివరి నాటికి ఫారెక్స్ నిల్వలు 723.8 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వ్యవస్థలో ద్రవ్య లభ్యత రోజువారీ సగటున రూ.75 వేల కోట్లుగా ఉంది.

# టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన ఆయన.. రంగనాయకుల మండపంలో ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తుడిగా ఎంతో మందికి సేవచేసే భాగ్యం దక్కిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం, భక్తుల నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు, అధికారులతో పాటు అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేలా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం.. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఉంటూనే టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవో బాధ్యతలనూ రవిచంద్ర నిర్వర్తించనున్నారు.

# నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

(మొదటి పేజీ తరువాయి)

పాటు డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొంటారని కార్మిక సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సమ్మె కారణంగా దేశవ్యాప్తంగా క్యాబ్, ఆటో, బైక్ ట్యాక్సీ సేవలకు అంతరాయం ఏర్పడనుంది. సమ్మెలో పాల్గొనే డ్రైవర్ల సంఖ్యను బట్టి ఆయా ప్రాంతాల్లో సేవల్లో సమ్మె తీవ్రత కనిపించనుంది. కనీస ఛార్జీలు, గిగ్ వర్కర్ల పని పరిస్థితులను నిరసిస్తూ ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ గిగ్ అండ్ ఎ÷-లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్ పేర్కొంది.క్యాబ్ సేవలను నియంత్రించేందుకు తీసుకొచ్చిన మోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్, 2025 ఉన్నప్పటికీ ఆయా ఎ÷-లాట్‌ఫామ్స్ మాత్రం ఇష్టానుసారం ఛార్జీలు నిర్ణయిస్తున్నాయని కార్మికసంఘాలు పేర్కొంటున్నాయి. కాబట్టి ప్రభుత్వమే జోక్యం చేసుకుని కనీస ఛార్జీలను నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేటు వాహనాలను కమర్షియల్ అవసరాలకు వినియోగించడంపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. డ్రైవర్ల ఆదాయానికి రక్షణ కల్పించడంతో పాటు, పని పరిస్థితుల మెరుగు కోరుతూ ఈ సమ్మె చేపడుతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్విక్‌కామర్స్ వర్కర్లు సమ్మె చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో కేంద్రం చొరవ తీసుకుని 10 నిమిషాల డెలివరీ హామీని తొలగించాలని ఆయా కంపెనీలకు సూచించింది. దీంతో బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెఎటో 10 నిమిషాల హామీని తొలగించాయి.

# మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు.ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నాన న్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇదిలావుంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై జాగృతి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

# రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి కేసీఆర్. కానీ, నేడు అధికారం చేతిలో ఉందనే అహంకారంతో, తన వైఫల్యాలను, తన ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద, ఆయన వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నాడు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అన్నారు. రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడకండి! మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద. కానీ రేవంత్ రెడ్డి తెలివిగా తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నాడు. ఈ విషపు వలలో మనం పడకూడదు. మన చర్చ, మన నిలదీత కేవలం ప్రజల కన్నీటి మీదనే ఉండాలి.ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాని ఆరు గ్యారంటీల గురించి నిలదీయండి. ఆ నమ్మకద్రోహం మీద యుద్ధంలా చర్చను మార్చండి అంటూ పిలుపునిచ్చారు. మన దృష్టిని ప్రజల సమస్యల మీదనే ఉంచుదాం.. మనకు ప్రాణసమానమైన తెలంగాణను ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం అని కెటిఆర్ అన్నారు.

# రేవంత్‌పై ఎన్నికల పిటిషన్

**- రేవంత్ అభ్యర్థనకు హైకోర్టు తిరస్కరణ**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 6:** హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. 2023లో భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు కాగా, వాటిని రద్దు చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొన్న న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

# ప్రజల మనిషి మేడా ధర్మారావు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు: వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

- మాజీ ఎంపిటిసి మేడా ధర్మారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు ప్రముఖులు



**తొలి అక్షరం/ఏన్కూర్ ఫిబ్రవరి 6:** వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ మేడా ధర్మారావుప్రజల మనిషి.. పేదల పక్షపాతి.. ఆదుకునే వాడు.. అందరి వాడు.. గెలిచినా ఓడినా నిలిచేవాడు.. ప్రజాశ్రేయస్సుకై పోరాడేవాడు..మాజీ ఎంపిటిసి మేడ ధర్మారావు ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించి భవిష్యత్ లో మరింత ఉన్నత శిఖరాలకు చేరేలా ప్రజాసేవకై శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.ప్రజల కష్టాల్లో వెన్నంటి వుండే నాయకుడు, ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించే ప్రజల మనిషి.. పట్టుదలకు, నిబద్ధతకు నిజమైన చిరునామా.. ఉవ్వెత్తున ఎగిసిపడే నవతరం ఉత్సాహానికి ఊపిరి యువతరం ప్రతినిధి మేడా ధర్మారావు అని కొనియాడారు జన్మదిన శుభాకాంక్షలు. తెలిపారు పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు దీనిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ ఏన్కూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్ ఏన్కూర్ మార్కెట్ చైర్మన్ గుగులోతు లచ్చి రామ్ నాయక్ వాసిరెడ్డి నాగేశ్వరరావు తాళ్లూరి నవీన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# భాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన అలంకాని పేట గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 6:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంఖానిపేట గ్రామంలో ఇటీవలే కాలం లో మృతి చెందిన శ్రీ. శే. మంగిశెట్టి మల్లయ్య వారి కుటుంబ సభ్యులను శ్రీ. శే ఎడ్ల సారంగం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదవ రోజు కార్యక్రమానికి గాను తమ వంతు సహాయంగా 50 కేజీ ల బియ్యని అందించిన గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా, ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రావణ్ కుమార్ , వార్డు సభ్యులు చీకటి వెంకన్న , ఆకుల ఉప్పలయ్య , మాజీ సర్పంచ్ లు ఎడ్ల కృష్ణయ్య, ఇడంపాక ప్రకాశం , మాజీ ఎంపిటిసి మాదాసు పద్మ -రామ్మూర్తి, రామాలయ కమిటీ వైస్ చైర్మన్ చీకటి సుమన్ , సొసైటీ డైరెక్టర్ మాదాసు సుధాకర్ , సీనియర్ నాయకులు ఎడ్ల సురేందర్ , లక్కకుల యాకయ్య , మాదాసు సారంగం , రమేష్ , గుంటుక కుమార్, మంగిశెట్టి మల్లయ్య,రాజు , ఆకుల సారంగం , సముద్రాల అశోక్, చీకటి వెంకన్న , జల్లే యాకయ్య , తదితరులు పాల్గొనడం జరిగింది.

# కన్నీటి వీడ్కోలు: 'అశ్విత' జ్ఞాపకాలతో మూగబోయిన మునిగలవీడు పాఠశాల!






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఫిబ్రవరి 06:** ఆ చిన్నారి నవ్వులు ఆ పాఠశాల ప్రాంగణంలో ఇంకా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి.. ఆ పాప రాసిన అక్షరాలు ఇంకా పలకపై తడి ఆరనేలేదు.. కానీ విధి ఆడిన వింత నాటకంలో ఒక నిండు ప్రాణం అనారోగ్యంతో గాలిలో కలిసిపోయింది. నెల్లికుదురు మండల కేంద్రంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన కమటం అశ్విత అకాల మరణం స్థానిక ప్రాథమిక పాఠశాలలో తీవ్ర విషాదాన్ని నింపింది.**కన్నీరు మునిగిన పాఠశాల** ఎప్పుడూ సందడిగా ఉండే ఆ పాఠశాల ఈరోజు నిశ్శబ్దమైపోయింది. తమ కళ్లముందే ఆడుతూ పాడుతూ తిరిగిన అశ్విత ఇక లేదన్న వార్తను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు జీర్ణించుకోలేకపోయారు. అనారోగ్యంతో పోరాడి ఆ చిన్నారి తుదిశ్వాస విడిచిందన్న వార్త తెలియగానే పాఠశాల ప్రాంగణమంతా కన్నీటి సంద్రమైంది.**ఘన నివాళి.. రెండ నిమిషాల మౌనం** శుక్రవారం ఉదయం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి అశ్వితకు ఘనంగా నివాళులర్పించారు. అశ్విత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ అందరూ కలసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు "అశ్విత కేవలం మా విద్యార్థిని మాత్రమే కాదు, మా కుటుంబ సభ్యురాలు. తను లేని లోటు ఈ పాఠశాలకు ఎప్పటికీ పూడ్చలేనిది. చిన్న వయసులోనే ఇలాంటి కష్టం రావడం బాధాకరం," అని ఉపాధ్యాయులు కన్నీటి పర్యంతమయ్యారు.**కుటుంబానికి అండగా..** అశ్విత తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు ఈ పుట్టెడు దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ఆ దేవుడు ప్రసాదించాలని కోరుకుంటూ ఉపాధ్యాయ బృందం తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. గ్రామంలోని ప్రతి ఇల్లు అశ్విత మరణంతో శోకతప్తమైంది.

# ఫిబ్రవరి 12న జరిగేసార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి





**తొలి అక్షరం/ఏన్కూర్ ఫిబ్రవరి 6:** కేంద్ర ప్రభుత్వం అనురిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఫిబ్రవరి 12-02-2026 న జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూఈరోజు ఏన్కూర్ మండల కేంద్రంలో మిర్చి మార్కెట్ యార్డ్ నందు సమ్మె ప్రచారం నిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియాపాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించింది. ఈ నాలుగు లేబర్ కోడలు ఏప్రిల్ ఒకటి నుండి అమలు కాబోతున్నాయి. నాలుగు లేబర్ కోడలు వల్ల కార్మికులకు నష్టదాయకంగా ఉన్నాయని, వెంటనే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలనిరైతులకు వ్యతిరేకంగా ఉన్న రైతుచట్టాలను రద్దు చేయాలని రైతుకు మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సంఘటిత, అసంఘటిత కార్మికులు రైతు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మిర్చి మార్కెట్ కార్మికులు పాపారావు కోటేశ్వరరావు నాగేశ్వరరావు రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

# విన్ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్






**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 6:** వరంగల్ నగరంలో విన్ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రైబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్ , ఈ కార్యక్రమం లో నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ సర్పంచ్ వడ్డే సురేష్, నాయకులు బొల్లెబోయిన విరస్వామి,అభి యాదవ్, ఆడెపు శ్రీనివాస్,సుభాష్లు పాల్గొన్నారు.

# నల్గొండలో కారు జోరు

- కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపిన నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 6:** నల్గొండ పట్టణ కేంద్రంలో టిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి శాసనమండలి సభ్యులు మంతెన కోటిరెడ్డి , టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి తో కలిసి... 5,13,21,14, 45,46,15,16,17,.డివిజన్ల లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరుపున విస్తృతంగా పర్యటించి... టిఆర్ఎస్ అభ్యర్థుల కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు... కంచర్ల పర్యటించిన అన్ని డివిజన్లోనూ... ప్రజలు మేళతాళాలతో మంగళహారపులతో.. డప్పు వాయిద్యాలతో కోలాటాలతో.. పెద్ద ఎత్తున స్వాగతం పలికారు, డివిజన్లో పర్యటిస్తున్నప్పుడు.. తమ నివాసాలముందు, నిలబడి చేతులు ఊపుతూ స్వాగతించారునల్లగొండ నియోజకవర్గాన్ని కెసిఆర్ దత్తత తీసుకొని... 1500 కోట్లు వెచ్చించి నల్లగొండ నగరాన్ని సర్వాంగసుందరంగా తీర్చి దిద్దారని.. ఆనాడు 300 కోట్లకు పైగా నిధులను, పానగలు ఉదయ సముద్రం ట్యాంక్ బండ్ గా, శిల్పారామం పచ్చులా,చాయ, వెంకటేశ్వర స్వామి దేవాలయాల అభివృద్ధికి, ఐటీ టవర్ నుండి 30 ఫీట్ల రోడ్డు... నల్లగొండ నడిబొడ్డు గడియారం సెంటర్లో, 95 కోట్లతో కళాభారతి.. ల కొరకు నిధులు మంజూరు చేయిస్తే... ఆ నిధులను వేరే పనులకు మళ్లించి తన అనుయాయి లకు కాంటాక్ట్ లకు ఇప్పించుకున్నారని.. మంత్రిగా గెలిచినప్పటి నుండి నల్గొండకు.. ఎటువంటి అభివృద్ధి పనులు చేయకుండా తాను.. ప్రారంభించిన పనులు మళ్లీ ప్రారంభిస్తూ... తానేదో సాధించినట్టు గొప్పలు చెప్పుకుంటున్నారని... మరోసారి మోసపోవద్దని తెలంగాణను తెచ్చిన కేసీఆర్ ను మరిచిపోవద్దని, నగరపాలక సంస్థ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పెద్ద మెజారిటీ తో గెలిపించాలని కోరారు..




# గర్దాసు విక్రమ్ సన్మానించిన నీతి విద్యాసాగర్



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 6:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన సర్పంచ్ గర్దాసు విక్రమ్ మాజీ మండలి చైర్మన్ సీనియర్ రాజకీయ నాయకులు నేతి విద్యాసాగర్ ని వారి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసినరు.

# గర్ధాస్ అనసూయ మృతుదేహానికి నివాళులు అర్పించిన యువనాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 6:** గర్ధాస్ అనసూయ పార్థివదేహానికి నివాళులు అర్పించినలిసర్పంచ్ గర్ధాస్ విక్రమ్ యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్ ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,కాటపల్లి యాదయ్య, మందడి శ్రీధర్ రెడ్డి, ఈర్లపల్లి మల్లయ్య, మండల నాయకులు రాస వెంకటేశం, కార్యదర్శి రవ్వ నర్సింహా, గర్ధాస్ కరుణాకర్, నక్క వెంకటేశం, గర్ధాస్ వెంకటేష్, సింగణబోయిన దినేష్, మంటి బిక్షం, రేపాక సత్తయ్య,రాదారపు మల్లేశం, గర్ధాస్ శ్రీకాంత్, గోళ్లేపల్లి యాదయ్య, గర్ధాస్ సాయి, కంబాలపల్లి శ్రీశైలం, శివగల్ల సంపత్, బోనగిరి మధు, బోనగిరి మహేష్, వెలిమినేటి నరేష్, పుట్టల సాయికుమార్, నీరుడు నరేష్, తదితరులు పాల్గొన్నారు.


# నర్సంపేటలో మున్సిపల్ ఎన్నికల ఇంటింటి ప్రచారంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి





**తొలిఅక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 6:** వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 09 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి ప్రవళిక-.సందీప్ ల గెలుపు కోసం ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట నియోజకవర్గం టీపిసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మరియు నెక్కొండ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# వివాహ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 6:** రామన్నపేట మండలం నీర్నేముల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రాంశివకుమార్ వివాహ వార్షికోత్సవ మరియు అతని కుమారుడు మని చరణ్ నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి మాజీ జెడ్పిటిసి జినుకల. వసంత ప్రభాకర్ గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ వార్డ్ మెంబర్ పెరుమండ్ల నవీన్ నాయకులు లవణం చంద్రశేఖర్ నోముల ప్రవీణ్ సతీష్ గౌడ్ కనకాచారి రామ్ కాశిలు పాల్గొన్నారు

# ప్రజల మాటే తీర్పు

- 7వ వార్డులో కొప్పునూరు ప్రవీణ్‌కే పట్టం


- 7 వార్డు అభ్యర్థికి మద్దతుగా ఎమ్మెల్యే ప్రచారం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 06:** మున్సిపల్ ఎన్నికల వేళ షాద్‌నగర్ 7వ వార్డులో ఎమ్మెల్యే రాక తో రాజకీయం మారిపోయింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొప్పునూరు ప్రవీణ్ వైపే ప్రజల మొగ్గు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొనగా, కాలనీ అంతటా కాంగ్రెస్ నినాదాలు మారుమోగాయి.ప్రజలతో ముఖాముఖి సంభాషణలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి గుమ్మం దగ్గర వినిపిస్తున్న మాట ఒక్కటే ఈసారి కాంగ్రెస్‌కే ఓటు అని తెలిపారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కనపడలేదని విమర్శించారు. కాలనీలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రజలు మౌలిక వసతుల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే అభివృద్ధి బాట పట్టిందని, కొప్పునూరు ప్రవీణ్‌ను గెలిపిస్తే 7వ వార్డు రూపురేఖలే మారుస్తామని భరోసా ఇచ్చారు.అభ్యర్థి కొప్పునూరు ప్రవీణ్ మాట్లాడుతూ హామీలు కాదు, చేసిన పనులే మా ప్రచారం అని స్పష్టం చేశారు. కోట్ల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మించామని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను విస్తరించి కాలనీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించామని వివరించారు. మంచినీటి కొరతను తొలగించామని, విద్యుత్ మౌలిక వసతులను మెరుగుపరిచామని తెలిపారు.పార్కులను ఆధునికీకరించి పిల్లలు, వృద్ధులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించామని, రేషన్ షాప్, అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు ద్వారా పేదల అవసరాలు తీర్చామని చెప్పారు.ఇప్పటికే కొత్త రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు మంజూరై పనులు ప్రారంభ దశలో ఉన్నాయని తెలిపారు.ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందితే 7వ వార్డును అభివృద్ధికి మోడల్‌గా నిలబెడతామని కొప్పునూరు ప్రవీణ్ ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/ఉప్పల్ ఫిబ్రవరి 06:** తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు బాల లక్ష్మి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ మెదక్, ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రసన్న హరికృష్ణ, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కీర్తి సంతోష్ రాజ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ ముదిరాజ్, అడ్వకేట్ రాము, యమ గాని సత్యం గౌడ్, దుద్దుల సతీష్ గౌడ్, తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రసన్న హరికృష్ణ మాట్లాడు తూ బీసీల రాజ్యాధికారం కోసం అందరం ఏకతాటి పైకి రావాలని, మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ఈ సందర్భంగా అన్నారు.

## డిస్టర్బింగ్ పీపీబీలు పరిశీలించిన నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్

**తొలి అక్షరం/ఆత్మకూరు: ఫిబ్రవరి 06:**

నంద్యాల జిల్లా వెలుగోడు మండలంలోని రెగడగూడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన డిస్టర్బింగ్ పీపీబీలు పై జాయింట్ కలెక్టర్ నంద్యాల కొల్లాబత్తుల కార్తీక్ గురువారం పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆత్మకూరు ఆర్డీవో గారు, వెలుగోడు తహసీల్దార్ పాల్గొన్నారు. గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పీపీబీల ఏర్పాట్లు, నిబంధనల ఉల్లంఘనలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు..నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పీపీబీలను తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు..

# డాక్టర్ వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి

- ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు రామన్నపేట నోముల శంకర్




**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 6:** రామన్నపేట సూపర్డెంట్ గా కరోనా కష్టకాలంలో రామన్నపేట మండల ప్రజలకు ధైర్యం చెబుతూ రామన్నపేట కోటర్స్ లో ఐదు సంవత్సరాలు ఉండి ఈ ప్రాంతానికి ఉత్తమ సేవలు అందించిన డాక్టర్ వెంకటేశ్వర్లు అకాల మరణం చాలా బాధాకరం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన లేరు అన్న విషయాన్ని తెలుసుకున్న హాస్పిటల్స్ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు ఏది ఏమైనా రామన్నపేట మండల కేంద్రంలో ఉండి ఈ ప్రాంతానికి సేవలు అందించిన మంచి డాక్టర్ల జాబితాలో డాక్టర్ వెంకటేశ్వర్లు అతని సతీమణి విజయలక్ష్మి ఉండడం ఈ ప్రాంతానికి సుమారుగా ఐదు సంవత్సరాలు మంచి సేవలు అందించడం తర్వాత ఇతర ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ అయి వెళ్లిపోయిన తర్వాత కూడా ఈ ప్రాంత ప్రజల అభిమానాన్ని పొందడం చాలా గొప్ప విషయం ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఇలాంటి గొప్ప డాక్టర్ను కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని ఆయన సేవలు గుర్తుచేసుకొని ఆయన చిత్రపటానికి హాస్పిటల్ బృందం పూలమాల వేయడం చాలా గొప్ప విషయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ తెలిపినారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 2వ వార్డు అభ్యర్థి చెట్ల నరసింహను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

- ఇంటింటికి నీళ్లు... కాలనీలకు సీసీ రోడ్లు... ప్రజల గుండెల్లో చెట్ల నరసింహ





**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 06:** గతంలో కాలనీలోని అనేక సమస్యలను పరిష్కరించి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ప్రజా నాయకుడు చెట్ల నరసింహను మరోసారి ఆశీర్వదించి గెలిపించుకుంటామని వార్డు ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చెట్ల నరసింహ ప్రతి ఇంటిని తడుతూ ప్రజలను కలుస్తూ తన అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తున్నారు. కాలనీల్లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ పనులు, సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లు, శుభ్రత కార్యక్రమాలు వంటి అనేక సమస్యలను గతంలో పరిష్కరించామని, మరింత అభివృద్ధి కోసం మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.ప్రజల సమస్యలు విన్న వెంటనే స్పందించే నాయకుడిగా, అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా పేరు తెచ్చుకున్న నరసింహకు ప్రతి వీధిలోనూ మంచి ఆదరణ లభిస్తోంది. యువత, మహిళలు, వృద్ధులు అందరూ ఆయనకు మద్దతు తెలుపుతూ భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇస్తున్నారు.ఈ సందర్భంగా చెట్ల నరసింహ మాట్లాడుతూ....ప్రజల విశ్వాసమే నా బలం. గెలిపిస్తే వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాను. ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అమలైన రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, మిషన్ భగీరథ, సీఎం సహాయక నిధి వంటి అనేక సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేశారని ప్రజలు తెలిపారు.ఇంటింటికి తిరుగుతూ తన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరుతున్నారు. ఆయనకు మహిళలు, యువత, వృద్ధుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.మా వార్డులో అభివృద్ధి కొనసాగాలంటే చెట్ల నరసింహ గెలవాలని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. ఈసారి భారీ మెజార్టీతో గెలిపించి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

# కారు గుర్తే అభివృద్ధి చిరునామా...

- టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి 6వ వార్డులో కేతావత్ రాజేందర్ సింగ్‌కు ప్రజల విశ్వాసం

- బీఆర్ఎస్ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని వెల్లడి



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 06:** షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 6వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేతావత్ రాజేందర్ సింగ్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు.కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకుంటూ తమ అభివృద్ధి అజెండాను వివరిస్తున్నారు.కారు గుర్తుకు ఓటు వేస్తేనే అభివృద్ధి పరుగులు పెడుతుంది అంటూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ...అదే స్ఫూర్తితో వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని రాజేందర్ సింగ్ హామీ ఇచ్చారు. తాగునీరు, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే నాయకత్వం అవసరమని, బీఆర్ఎస్ పార్టీతోనే స్థిరమైన అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. స్థానికులు మాట్లాడుతూ...కేతావత్ రాజేందర్ సింగ్ ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడు. మా వార్డు అభివృద్ధి కోసం కారు గుర్తుకే ఓటేస్తాం అని తమ మద్దతు వ్యక్తం చేశారు.ప్రచారానికి విశేష స్పందన లభిస్తుండటంతో ఈసారి 6వ వార్డులో బీఆర్ఎస్ విజయం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ కార్యక్రమంలో ఉప్పర గడ్డ సర్పంచ్ చందు నాయక్ ,యానం శేఖర్ రెడ్డి, జాను నాయక్, సంతోష్ నాయక్ నాయకులు పాల్గొన్నారు.



# కన్నీటి 'డెలివరీ': తండా వెలుగును ఆర్పేసిన అతివేగం!

- బతుకుదెరువు కోసం వెళ్తే.. బలిపీఠం ఎక్కించిన విధి: ఉప్పల్‌లో డెలివరీ బాయ్ మహేష్ దుర్మరణం
- ఆర్డర్ ఇచ్చి వస్తుండగా మృత్యువై వచ్చిన బస్సు.. రూప్లా తండాలో ఆగని ఆక్రందనలు






**తొలి అక్షరం/ఇనుగుర్తి ఫిబ్రవరి 6:** అతడు నడిపింది కేవలం బైకు కాదు.. తన కుటుంబ ఆశల రథం. అతడు మోసింది కేవలం సరుకుల బ్యాగు కాదు.. తన నిరుపేద తల్లిదండ్రుల కష్టాలను తీర్చే బాధ్యత. కానీ, ఆ యువకుడి ఆశలు, ఆ తల్లిదండ్రుల కలలు ఉప్పల్ రింగ్ రోడ్డుపై రక్తం ముద్దయ్యాయి. బతుకుదెరువు కోసం మహానగరానికి వచ్చిన ఓ తండా బిడ్డ, అతివేగంగా వచ్చిన బస్సు రూపంలో మృత్యువు కబళించడంతో విగతజీవిగా మారాడు.**ముక్కలైన కలలు.. మిగిలిన కన్నీళ్లు:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం, వీరారెడ్డిపల్లి పక్కనే ఉన్న రూప్లా తండాకు చెందిన మహేష్ (20), తన పేదరికాన్ని జయించాలని హైదరాబాద్‌కు వచ్చాడు. బోడుప్పల్‌లో నివాసముంటూ 'బ్లింకిట్' సంస్థలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఏడు గంటలకు ఒక ఆర్డర్ పూర్తి చేసి, తదుపరి పని కోసం వెళ్తుండగా ఉప్పల్ బస్టాండ్ సమీపంలో కాలయముడిలా వచ్చిన బస్సు అతడిని ఢీకొట్టింది. నిప్పులాంటి నిండు ప్రాణం బస్సు చక్రాల కింద నలిగిపోయింది. రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న డెలివరీ బ్యాగు, బైకు ముక్కలు చూస్తుంటే అక్కడ జరిగిన ప్రమాద భీభత్సం అర్థమవుతోంది.**గుండె పగిలేలా.. తల్లిదండ్రుల రోదన:** ప్రమాద వార్త తండాకు చేరగానే రూప్లా తండా ఒక్కసారిగా మూగబోయింది. "నాయనా మహేషా.. మమ్మల్ని ఎవరికి వదిలి వెళ్లిపోయావురా.. నాలుగు పైసలు సంపాదించి మా కష్టాలు తీరుస్తానన్నావు కదరా" అంటూ తల్లిదండ్రులు వేస్తున్న కేకలు గాలిలో కలిసిపోతున్నాయి. కొడుకు మృతదేహాన్ని చూసి వారు పడుతున్న వేదన వర్ణనాతీతం. "మా బిడ్డ కష్టపడి బతకడానికి వెళ్లాడు.. ఆ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం మా కొడుకును మాకు కాకుండా చేసింది" అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**విచారణలో పోలీసులు:** సంఘటనా స్థలానికి చేరుకున్న ఉప్పల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, నగరంలో డెలివరీ బాయ్స్ భద్రతపై ఈ ఘటన మరోసారి ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఏదేమైనా, చేతికి వచ్చిన కొడుకు అకాల మరణంతో రూప్లా తండాలో విషాద చాయలు అలుముకున్నాయి.

# చేసిన పనులే నమ్మకం..మరోసారి ఆశీర్వదించాలంటూ సుధీర్ విజ్ఞప్తి

- అభివృద్ధే నమ్మకం.. 8వ వార్డులో బీఎస్ సుధీర్‌కు ప్రజల ఆదరణ

- అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి సుధీర్‌కే అవకాశం కల్పించండి






**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 06:** షాద్‌నగర్ మున్సిపాలిటీ 8వ వార్డులో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది.గతంలో కౌన్సిలర్‌గా పనిచేసి వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఎస్ సుధీర్ మరోసారి ప్రజల తీర్పు కోసం రంగంలోకి దిగారు.నేను చేసిన పనులే నా బలం అంటూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.వార్డులో తాగునీటి సౌకర్యాలు, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రజల అవసరాలను తెలుసుకుని తక్షణమే స్పందించడం తన విధానమని పేర్కొన్నారు.అభివృద్ధి చేసి ఓటు అడుగుతున్నాను.మరోసారి ఆశీర్వదించండి అంటూ ఓటర్లను వినమ్రంగా కోరారు.మళ్లీ అవకాశం ఇస్తే 8వ వార్డును మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు.సుధీర్ చేపట్టిన పనులపై స్థానికులు సానుకూలంగా స్పందించడంతో 8వ వార్డులో ఆయనకు మద్దతు పెరుగుతుంది.

# ఆర్థిక విద్య పైన అవగాహన సదస్సు

**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి06:** సెబి స్మార్ట్ ట్రైనర్ ఎం.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ మరియు డాక్టర్.ఎల్. కమల ప్రిన్సిపల్ అధ్యక్షతన ఫిబ్రవరి 6 న దేశవ్యాప్తంగా పెట్టుబడిదారులలో విద్యార్థులలో పౌరులలో ఆర్థిక అక్షరాస్యతను పెంచడానికి స్టాక్ మార్కెట్ మరియు మ్యూచువల్ ఫండ్స్ అవగాహన సదస్సులను నిర్వహిస్తుంది ఈ సందర్భంగా షాద్నగర్ డిగ్రీ కళాశాలలో కూడా సదస్సును నిర్వహించి ప్రాథమిక పొదుపు పెట్టుబడి ఊహ్యాలు నష్టభయాలు మరియు సైబర్ నేరాల నివారణ కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1930,సైబర్ నేరాల గురించి ఫిర్యాదు చేయడం, ఆర్థిక ప్రణాళిక,ఆర్థిక సాధికారత, ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతను సెబీ స్మార్ట్ ట్రైనర్ శ్రీనివాస్ రెడ్డి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్ పి సత్యనారాయణ డాక్టర్ జయ కాగడ, డాక్టర్ కె అనురాధ ,బి.యాదగిరి ,కె.అరుణ కె.సుష్మిత, కె.నాగలింగం ,బి.చామంతి, కె.కృష్ణవేణి, నాగ సందీప్, ఎస్ మురళి గుప్తాకే స్వాతి పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం తో పాటు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల 2026-27 అడ్మిషన్స్ కోసం కళాశాల బ్రోచర్ని సెబి స్మార్ట్ ట్రైనర్ ఎం శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్ కమల మరియు అధ్యాపక బృందం విద్యార్థిలు అందరూ కలిసి కళాశాల బ్రోచర్ని విడుదల చేయడం చేయడం జరిగింది.



# పక్క ప్రణాళిక మేని పోస్టో....ప్రజల ముందుకు ప్యాట అశోక్

**ఉచిత ఆర్.ఓ నీరు, సీసీ కెమెరాలు, సీసీ రోడ్లు,డ్రైనేజీ, పారిశుధ్యం, సోలార్ ప్లాంట్లు, పేదలకు చేయూత**

**కమలం వికసిస్తేనే కాలనీకి అభివృద్ధి చిగురిస్తుంది**

**ఇంటింటి ప్రచారంతో ఊపందుకున్న కమల దళం**

**ధర్మ పరిరక్షణ , అభివృద్ధే లక్ష్యం**

**9వ వార్డులో ప్యాట అశోక్‌కు బీజేపీ నేతల మద్దతు**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి06:** షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల వేళ 9వ వార్డు రాజకీయంగా హాట్‌టాపిక్‌గా మారింది. ప్రతి వీధి, ప్రతి కాలనీ ప్రచార నినాదాలతో మార్మోగుతోంది. బీజేపీ బలపరిచిన అభ్యర్థి ప్యాట అశోక్ కుమార్ గెలుపే లక్ష్యంగా కమల దళం సమగ్ర వ్యూహంతో ముందుకెళ్తోంది. ఇంటింటి ప్రచారం, మూలమూల సమావేశాలు, యువతతో చర్చలు, మహిళలతో ప్రత్యక్ష మట్లాడటం వంటి కార్యక్రమాలతో బీజేపీ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన ఊపందుకుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయి నేతలు, మాజీ యువమోర్చా అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ స్వయంగా రంగంలోకి దిగడం ప్రచారానికి మరింత ఊపునిచ్చింది. కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇస్తున్నారు. ప్రతి ఓటు కమలానికి వేయాలని, ధర్మ పరిరక్షణకు, అభివృద్ధి సాధనకు బీజేపీనే ప్రత్యామ్నాయం అని స్పష్టం చేస్తున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ....దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడు నరేంద్ర మోడీ. ఆయన నాయకత్వంలో దేశం సుపరిపాలన వైపు దూసుకెళ్తోంది. అవినీతి రహిత పాలన, పారదర్శకత, ప్రజా సంక్షేమమే బీజేపీ లక్ష్యం. అదే మోడల్‌ను షాద్‌నగర్‌లో కూడా అమలు చేయాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు కాలనీల సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని, కాంగ్రెస్ 420 హామీలతో ప్రజలను మోసం చేసిందని, బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల వల్ల కోట్లాది కుటుంబాలకు నేరుగా లబ్ధి చేకూరిందని ఆయన గుర్తు చేశారు. ఉజ్వల పథకంతో గృహిణులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, పీఎం ఆవాస్ యోజనతో పేదలకు ఇళ్లు, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య భద్రత, స్వచ్ఛ భారత్‌తో పారిశుధ్యం, స్టార్టప్ స్టాండ్ అప్ ఇండియా ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు, డిజిటల్ ఇండియా ద్వారా సేవలు ప్రజల చేతుల్లోకి వచ్చాయని వివరించారు. ఈ పథకాలు బీజేపీ పాలనలో అభివృద్ధి ఎలా సాధ్యమో నిరూపిస్తున్నాయని తెలిపారు. అభ్యర్థి ప్యాట అశోక్ కుమార్ మాట్లాడుతూ...పక్క ప్రణాళికతో ప్రజాసేవకు సిద్ధం9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పేట అశోక్ కుమార్ ముందుకు సాగుతున్నారు. షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ బలపరిచిన అభ్యర్థి పేట అశోక్ కుమార్ స్పష్టమైన మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వచ్చారు. ప్రతి కాలనీలో ఉచిత ఆర్.ఓ తాగునీరు, సీసీ కెమెరాలతో భద్రత, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి, ప్రతివారం ఫాగింగ్, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, వర్షపు నీటి సంరక్షణ, పేద విద్యార్థులు మహిళలకు చేయూత, ఉచిత లీగల్ సేవలు వంటి కార్యక్రమాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మాటలకే కాదు. పనికే ప్రాధాన్యం. 9వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని,కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రజాసేవే నా లక్ష్యం. గతంలో స్వల్ప ఓట్ల తేడాతో ఓడినా ప్రజల మధ్యే ఉన్నాను. ఓటమిని పాఠంగా తీసుకుని మరింత సేవ చేయాలనే సంకల్పంతో కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. తాగునీటి కొరత, డ్రైనేజ్ సమస్యలు, చెత్త పారవేయడం, రోడ్ల దుస్థితి వంటి సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయని, కౌన్సిలర్‌గా ఎన్నికైతే ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకువస్తానని హామీ ఇచ్చారు. మోడీ మార్గంలో అభివృద్ధి... మన వార్డులో మార్పు అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని, కేంద్ర పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అందేలా చేస్తానని చెప్పారు. 9వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రచారంలో పార్టీ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నారు. స్థానికులు కూడా బీజేపీపై విశ్వాసం వ్యక్తం చేస్తూ ఈసారి కమలం వికసించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. 9వ వార్డులో కమలం జోరు పెరిగింది. బీజేపీ ప్రచారం ఊపందుకోవడంతో ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. ఈసారి అభివృద్ధి కోసం ప్రజలు కమలం వైపు మొగ్గు చూపుతున్నట్టు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



# అంబులెన్స్‌లో కేసు విచారణ జరిపిన న్యాయమూర్తి..

**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి:** పోలీసులు దాఖలు చేసిన కేసు కోర్టులో విచారణకు రాగా వృద్ధురాలు అయిన ఫిర్యాది అణువోజు రాజేశ్వరికి పక్షవాతం రావడంతో ఆమెను శుక్రవారం అంబులెన్స్ లో కోర్టుకు తీసుకొని రాగా ఆమె యొక్క వాంగ్మూలాన్ని మెజిస్ట్రేట్ భానోత్ రాజేశ్వర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, న్యాయవాది సమక్షంలో అంబులెన్సు లో స్వీకరించటం జిల్లా కోర్టు ఆవరణలో జరిగింది. ఈ కేసు వివరాల్లోకి వెళితే చిగురు మామిడికి చెందిన అనువోజు రాజేశ్వరికి ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉన్నారు. వారికి పెళ్లిళ్లు కావాటంతో పాటు ఆమె భర్త చనిపోవడంతో ఒంటరిదయింది. తనని ఉద్యోగి అయిన కొడుకు అణువోజు వెంకటేశ్వర్లు పట్టించుకోకపోవడంతో ఇబ్బందుల్లో ఉన్న ఆమె ఆర్డిఓ వద్ద కొడుకు పై ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు విచారించిన ఆర్డీవో వెంకటేశ్వర్లు నెలకు 4000 రూ.లు పోషణ నిమిత్తం తల్లికి చెల్లించాలని తీర్పునిచ్చారు. కొడుకు డబ్బులు చెల్లించకపోవడంతో ఇబ్బందుల్లో ఉన్న ఆమె చిగురుమామిడి పోలీసులకు కొడుకు పై ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు పై కొడుకు వెంకటేశ్వర్లు పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యా ప్తు జరిపి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసు విచార ణకు రాగా ఫిర్యాది రాజేశ్వరి యొక్క సాక్ష్యం కోర్టు స్వీకరించాల్సి ఉంది. పక్షవాతం వచ్చి ఆమె రాలేని పరిస్థితిలో ఉండగా అంబులెన్స్ లో ఆమెను కోర్టుకు తీసుకొని వచ్చారు. అంబులెన్స్ లో ఉన్న ఆమె వద్దకు మెజిస్ట్రేట్ వెళ్లి ఆమె యొక్క వాంగ్మూలాన్ని ప్రాసిక్యూటరు వీరస్వామి, న్యాయవాది టీ వేణుగోపాల్ ల సమక్షంలో అంబులెన్స్ లోనే రికార్డ్ చేశారు. ఫిర్యాది రాజేశ్వరి కొడుకు వెంకటేశ్వర్లుకు వ్యతిరేకంగా సాక్షం చెప్పడం గమనార్హం.

# బెదిరింపులకు కాలం చెల్లింది... బీజేపీ అంటేనే ధర్మం, అభివృద్ధి

**రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కాలనీలో రోడ్లు ఎందుకు వేయలేదు..?**

**బిఆర్ఎస్, కాంగ్రెస్ మీ మాయ మాటలు .... ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు**

**కాంగ్రెస్‌బీఆర్ఎస్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధ్వజం**

**బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని హోటల్ మహాశయులకు పిలుపు**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 06:** షాద్‌నగర్ పట్టణంలో ఇకపై బెదిరింపుల రాజకీయాలకు చోటులేదని, ప్రజాస్వామ్యంలో ప్రజలే అధిపతులని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని మల్లికార్జున కాలనీలో నిర్వహించిన కార్నర్ సమావేశంలో 9వ వార్డు బీజేపీ అభ్యర్థి ప్యాట అశోక్ కుమార్‌కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూడఎవ్వరికి భయపడాల్సిన అవసరం లేదుడ మీ ఓటు మీ హక్కు అని స్వచ్ఛందంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాలు గడిచినా కాలనీల్లో రోడ్లు లేవని, డ్రైనేజీ సమస్యలు అలాగే ఉన్నాయని, తాగునీటి ఇబ్బందులు తీరలేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. **దొంగ హామీలతో కాంగ్రెస్ మోసం** దొంగ హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ఒప్పంద రాజకీయాలు చేస్తూ ప్రజల సమస్యలను మర్చిపోయారని ఆరోపించారు. బీఆర్ఎస్ అవినీతి వ్యవహారాలపై విచారణ పేరుతో కాలయాపన మాత్రమే చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను భయపెట్టే భాష మాట్లాడుతున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే షాద్‌నగర్ ప్రజలు ధైర్యంగా ఉంటారని, ఇలాంటి బెదిరింపులకు లొంగబోరని ధీమా వ్యక్తం చేశారు. **బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం** దోచుకోవడం, దాచుకోవడమే కాంగ్రెస్ అజెండా. బీజేపీ అంటే సేవ, నిబద్ధత, పారదర్శక పాలన అని తెలిపారు. 9వ వార్డు అభ్యర్థి అశోక్‌ను గెలిపిస్తే ప్రతి కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు, తాగునీటి సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. **బిఆర్ఎస్ పార్టీపై విమర్శల వర్షం కురిపించారు** కారు గుర్తు అంటారుడ కానీ ఆ కారుకు నాలుగు టైర్లు కూడా లేవు. ఒక టైర్ కేటీఆర్, ఒకటి హరీష్ రావు, ఇంకొకటి కవిత, మరొకటి కేసీఆర్. అందరూ తమ తమ దారులు చూసుకున్నారు. ప్రజల కోసం ఆ కారు కదలడం లేదని ఎద్దేవా చేశారు. కేంద్ర నిధులతోనే అభివృద్ధి పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనైనా, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలోనైనా రాష్ట్రానికి వచ్చిన నిధులు కేంద్రం నుంచేనని స్పష్టం చేశారు. పేరు మాత్రం వారు పెట్టుకుంటున్నారని విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని, హైస్పీడ్ రైలు ఎలివేటెడ్ కారిడార్, జాతీయ రహదారుల విస్తరణతో రవాణా అభివృద్ధి సాధ్యమైందన్నారు. షాద్‌నగర్ ప్రాంతం కూడా అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతుందని చెప్పారు. రాష్ట్రంలో దోపిడీ పాలన రాష్ట్ర మంత్రులు శాఖలు పంచుకుని దోపిడీకి పాల్పడుతున్నారని, తెలంగాణను రియల్ ఎస్టేట్ కంపెనీలా మార్చారని ఆరోపించారు. ఉద్యోగులకు పెండింగ్ డిఏలు, రిటైర్డ్ సిబ్బందికి బకాయిలు చెల్లించడం లేదన్నారు. **బీజేపీ అభ్యర్థులను గెలిపించండి... అభివృద్ధి నా బాధ్యత** ఈ ఎన్నికలు కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కాదని, తెలంగాణ భవిష్యత్తుకు నిర్ణయించేవని,బీజేపీ అభ్యర్థులను గెలిపించండిడ షాద్‌నగర్ అభివృద్ధి మా బాధ్యత. ధర్మానికి ఓటు వేయండిడ కమలం గుర్తుకు ఓటేసి మార్పు తీసుకురండని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, కక్కునూరు వెంకటేష్ గుప్తా, డాక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 8న నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**• 19 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో.. • రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక**

**తొలి అక్షరం/నంద్యాల, ఫిబ్రవరి 06:** ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 8 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల కు రామకృష్ణ డిగ్రీ కళాశాల శ్రీ స్వామి వివేకానంద ఆడిటోరి యంలో నంద్యాల జిల్లా స్థాయి 19 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్. రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 7 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్‌సైట్‌లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని, నంద్యాల జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

# నేడు బోడుప్పల్‌లో విద్యుత్ నిలిపివేత

**- వినియోగదారులు సహకరించాలి**

**- బోడుప్పల్ ఏఈ ఎన్.వేణుగోపాల్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి6:** బోడుప్పల్ సెక్షన్ పరిధిలో నేడు పలు సబ్-స్టేషన్ల పరిధిలో అత్యవసర నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఎన్. వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వర్షాకాలం, గాలివానల దృష్ట్యా విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే (పీఎంఐ) పనులతో పాటు, కొన్ని సాంకేతిక మార్పుల(డీసీ వర్క్స్) కోసం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. **ఫీడర్ల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి: ఉదయ్ నగర్ ఫీడర్ (ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు):** 33/11కేవి బోడుప్పల్ సబ్-స్టేషన్ పరిధిలోని ఈస్ట్, వెస్ట్ బృందావన్ కాలనీలు, శ్రీనివాస కాలనీ, సత్తిరెడ్డి కాలనీ, ఉదయ లక్ష్మి నగర్, కేశవ్ నగర్, ఆకృతి టౌన్‌షిప్, ఎన్టీఆర్ స్టాచ్యూ రోడ్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు. **వివేకానంద ఫీడర్ (మధ్యాహ్నం 2నుండి సాయంత్రం 5 గంటల వరకు):** 33/11ఖఎ ఇంద్రానగర్ సబ్-స్టేషన్ పరిధిలోని మణికంఠ నగర్, వివేకానంద నగర్, శ్రీలక్ష్మి నగర్, లెక్చరర్స్ కాలనీ,ఐఐసిటి కాలనీ, భీంరెడ్డి కాలనీ, అశోక్ నగర్, గ్రీన్ సిటీ, అన్నపూర్ణ కాలనీల్లో సరఫరా నిలిపివేస్తాం. **బొల్లిగూడెం ఫీడర్ (ఉదయం 10నుండి 10:30 వరకు):** కేవలం అరగంట పాటు బొల్లిగూడెం, అంజయ్య ఎన్క్లేవ్, ఎస్.బి.ఆర్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, రాజలింగం కాలనీ (ఫేజ్ 1, 2), సూరజ్ నగర్, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో అంతరాయం కలుగుతుంది. “ముందస్తు జాగ్రత్త చర్యగా చేపడుతున్న ఈ పనుల వల్ల కలిగే అసౌకర్యాన్ని గమనించి, ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలి అని ఏఈ వేణుగోపాల్ కోరారు. పనులు పూర్తి కాగానే నిర్ణీత సమయం కంటే ముందే సరఫరాను పునరుద్ధరిస్తామని ఆయన స్పష్టం చేశారు.




# ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం: ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూరు ప్రతినిధి(పస్తం సాంబ),ఫిబ్రవరి 6:** గుర్తూరు తెలంగాణ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను వివిధ తరగతుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. **సీట్ల వివరాలు: 6వ తరగతి:** కొత్తగా ప్రవేశించే విద్యార్థుల కోసం మొత్తం 100 సీట్లు అందుబాటులో ఉన్నాయి. **7 నుంచి 10వ తరగతి:** ఈ తరగతుల్లో ప్రస్తుతం ఖాళీగా ఉన్న మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నారు. **దరఖాస్తు రుసుము:** ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు రూ.125, ఓసీ విద్యార్థులు రూ.200 చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు సమీపంలోని ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులకు ఫిబ్రవరి 28 ఆఖరి తేదీ అని, గడువు ముగిసేలోగా విద్యార్థులు తమ దరఖాస్తులను సమర్పించాలని ప్రిన్సిపాల్ కోరారు.



# మద్రాస్ హైకోర్టులో నటుడు విజయ్‌కు చుక్కెదురు

**• ఆదాయపన్ను శాఖ జరిమానాపై పిటిషన్ కొట్టివేత**

**చెన్నై,ఫిబ్రవరి6:** మద్రాసు హైకోర్టులో నటుడు, టీవీకే అధినేత విజయ్ కు చుక్కెదురైంది. ఆదాయపన్ను శాఖ విధించిన పెనాల్టీకి వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించగా.. విచారించిన న్యాయస్థానం విజయ్ పిటిషన్‌ను కొట్టేసింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. దీనిపై 2022లో విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. గత నెలలో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు.. ఇప్పుడు పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపన్ను రిటర్న్ దాఖలు చేసినప్పుడు ఆ ఏడాది విజయ్ రూ.35 కోట్లు ఆదాయం పొందినట్లు ఆదాయ పన్ను శాఖ మద్రాసు హైకోర్టులో నివేదిక దాఖలు చేసింది. అందుకు సంబంధించి మదింపు చేపట్టిన ఆదాయపన్ను శాఖ విజయ్ ఇంట్లో జరిపిన సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలను సరిచూడగా 'పులి' సినిమాకు తీసుకున్న రూ.15 కోట్ల ఆదాయాన్ని లెక్కల్లో చూపలేదని తేలింది. ఆ ఆదాయాన్ని దాచినందుకు రూ.1.50 కోట్ల జరిమానా విధిస్తూ ఆదాయపన్ను శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ విజయ్.. మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. విజయ్ నటించిన కొత్త సినిమా 'జన నాయగన్' వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ ఎప్పుడనే ఉత్కంఠ ఇంకా వీడలేదు. ఈ క్రమంలో పన్ను జరిమానా కేసులో విజయ్ రిట్ పిటిషన్‌ను మద్రాస్ హై కోర్టు శుక్రవారం కొట్టివేసింది. 2015 సెప్టెంబర్ 30న ఐటి అధికారులు నిర్వహించిన సోదాలను అనుసరించి మాత్రమే నటుడు విజయ్ పన్నులు చెల్లించారని, అంతకు ముందు వచ్చిన ఆదాయానికి సంబంధించి కాదని, ఐటి శాఖ విధించిన జరిమానాను రద్దుచేయలేమని జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి తీర్పునిచ్చారు. ఆదాయపన్ను చట్టం ప్రకారం నిర్దేశించిన కాల పరిమితిలోపు జరిమానా ఉత్తర్వు జారీ చేయబడిందని ఆయన తేల్చారు. 015-16 ఆర్థిక సంవత్సరంలో అదనపు ఆదాయాన్ని స్వచ్ఛందంగా వెల్లడించినందుకు ఆదాయ పన్ను శాఖ తనకు రూ.1.50కోట్ల జరిమానా విధించడాన్ని వ్యతిరేకిస్తూ 2022లో నటుడు విజయ్ రిట్ పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2015లో వచ్చిన పులి సినిమా నిర్మాతలు, ఎస్‌కెటి స్టూడియోస్‌కు చెందిన పి.టి.సెల్వకుమార్, శిబు చెక్కుల ద్వారా రూ.16కోట్ల పారితోషకంతో పాటు రూ.4.93 కోట్ల నగదును చెల్లించారని, చెక్కు మొత్తానికి మాత్రమే పన్ను మినహాయింపు (టిడిఎస్) జమ చేశారని, నగదు లావాదేవీకి కాదని ఐటి శాఖ పేర్కొంది.



# మిర్చిరైతులకు మంచి రోజులు

**• వరుసగా పెరుగుతున్న ధరలతో ఆనందం**


**వరంగల్,ఫిబ్రవరి6:** మిర్చి రైతులకు చాలాకాలం తరవాత మంచిరోజులు వచ్చాయి. పంటలకు గణనీయంగా ధరలు పలుకుతున్నాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు ఘాటెక్కుతున్నాయి. గత రికార్డులను బ్రేక్ చేస్తూ వండర్‌హాట్ రకం మిర్చి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.38వేల ధర పలికి రికార్డు సృష్టించింది. ఏనుమాముల మార్కెట్‌కు మిర్చి రాబడులు గణనీయంగా తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. కాగా, బుధవారం వండర్‌హాట్ మిర్చి రూ.37,100 ధర పలికి ఆల్‌టైం రికార్డు సృష్టించగా, ఒక్క రోజు వ్యవధిలోనే రూ.900 పెరిగి రూ.38వేలు పలకడం విశేషం. వరుసగా రెండు రోజుల నుంచి మిర్చి ధరలు రికార్డు స్థాయికి చేరుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వండర్‌హాట్, 341 రకాలను సాగు చేసిన రైతులకు మంచి లాభాలు వస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే యూఎస్ 341 రకం మిర్చికి రూ. 26,700, దీపిక రకం మిర్చికి రూ.27వేలు, తేజ రకం మిర్చికి రూ.19,500, పత్తికి రూ.7,630, మినుములకు రూ.8,602, పెసర్లకు రూ.8,352 గరిష్ఠంగా ధరలు పలికాయి. వరంగల్ ఏనుమాముల



వ్యవసాయ మార్కెట్‌లో గురువారం పత్తి ధర స్వల్పంగా తగ్గింది. బుధవారం రూ.7,700 ఉండగా ఒక్క రోజులో క్వింటాల్‌కు రూ.70 తగ్గి రూ.7,630కి పడిపోయింది. దీంతో ధరలో స్వల్ప తగ్గుదల చోటు చేసుకుంది.

# గడ్చిరోలిలో మరోమారు కాల్పులు

**• ముగ్గురు మావోయిస్టుల మృతి**



**రాయపూర్, ఫిబ్రవరి6:** మహారాష్ట్ర - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీస్ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పులు జరిగాయి. గడ్చిరోలి అడవుల్లో జరిగిన ఈ కాల్పుల ఘటనలో భారీ నష్టం వాటిల్లింది. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో.. పోలీసులు, భద్రతా బలగాలు గురువారం నుంచి గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా బలగాలు అడవిలోకి ప్రవేశించగానే మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు మొదలయ్యాయి. ప్రతిగా బలగాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. ఈ హోరాహోరీ పోరులో కమాండో దీపక్ ప్రాణాలు కోల్పోగా, గాయపడిన మరో అధికారిని మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలిలో ఏకే-47, ఊజఖీ స్వాధీనం చేసుకున్నాయి భద్రతా బలగాలు. ఘటనా స్థలంలో పోలీసులు.. ఆయుధాలు, విప్లవ సాహిత్యం, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆ ప్రాంతంలో ఇంకా కొందరు మావోయిస్టులు దాగిఉండే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌తో గడ్చిరోలి జిల్లాలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. స్థానికులను అప్రమత్తం చేసిన అధికారులు.. అటవీ ప్రాంతాల వైపు వెళ్లవద్దని సూచనలు జారీ చేశారు. ఎన్‌కౌంటర్ పూర్తైన తర్వాత మృతుల సంఖ్య, స్వాధీనం చేసుకున్న ఆయుధాల వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# బానిస భావజాలంలో విమర్శల జోరు !

గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోడీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మటాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశం గురించి, ప్రపంచం గురించి తెలియదనుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్ధత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు. టెక్నాలజీ అభివృద్ధి కోసం, ఆ రంగంలో ప్రముఖులతో సంబంధాల కోసమే సంప్రదించానని, అతను నేరస్తుడని తెలీదని పురి చెబుతున్నారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన క్రిమినల్ గురించి ఐఎఫ్ఎస్ మాజీ అధికారికి తెలియదనడం బుకాయింపున అంటున్నారు. అయితే అందులో బిల్‌గేట్స్, ట్రంప్, క్లింటన్, హిల్లరీ క్లింటన్ ఇలా ఎందరో ప ఏర్లు ఉన్నాయి. అప్పట్లో ఏదో సందర్భంలో అతనిని కలిసే ఉంటారు. అంతమాత్రాన అతనో సచ్ఛీలుడిగా, అతనికి పెద్ద హోదా ఆపాదించి మనలను మనం చిన్న చేసుకోవడం దారుణం. 2017 జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించడం మినహా మిగతాదంతా అబద్ధమని, ఆ నేరస్తుడి కల్పనలని పేర్కొంటూ కేంద్రం ఖండించింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఇ మెయిల్స్‌కు సంబంధించిన అంతర్జాతీయ కథనాలపై స్పందించడం సరికాదు. ఎవరికి వారు ఏదో ఊహించుకుని ఎప్‌స్టిన్‌ను ఆకాశానికి ఎత్తడం, అతనో దేవదూతగా భావించడం దుర్మార్గం. ఒక లైంగిక వ్యభిచారి అయిన ఎప్‌స్టిన్ గురించి తెలుసుకుంటే మంచిది. ట్రంప్, బిల్ క్లింటన్ మొదలు ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ప్రముఖుల చీకటి కోణాలను వెలుగులోకి వచ్చాయని అనుకోవడం కూడా అంతే పొరపాటు. ఇలాంటి కథనాలను వండివార్చే లెఫ్ట్ నేతలు దేశం గురించి ఆలోచిస్తే మంచిది. ముందుగా రాహుల్ పేరు ఎందుకు ప్రస్తావనకు వచ్చిందో నిలదీస్తే మంచిది. మోడీని నిందించాలనుకుంటే పార్లమెంటులో నిలదీయండి. అతని నిర్ణయాలను తిప్పికొట్టండి. పార్లమెంటులో మాట్లాడడం చేతకాని నేతలంతా జెఫ్రీ ఎప్‌స్టీన్ అనే ఓ వ్యభిచారి కథనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, అదికూడా అతను ఈ భూమ్మీద లేడు కనక వివరాలు ఇవ్వలేడు కనుక బురదజల్లడం సరికాదు.











# ఆరోసారి విశ్వవిజేతగా భారత్...

● అండర్19 వరల్డ్ కప్ ఫైనల్లో ఇంగ్లండ్‌పై గ్రాండ్ విక్టరీ ● అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లండ్‌పై 100 పరుగుల తేడాతో భారత్ ఘనవిజయం ● కేవలం 80 బంతుల్లో 175 పరుగులతో విధ్వంసం సృష్టించిన వైభవ్ సూర్యవంశీ ● భారీ లక్ష్యఛేదనలో ఫల్కనర్ (115) సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా ఇంగ్లండ్‌కు తప్పని ఓటమి

● టోర్నీ ఆద్యంతం అద్భుత ప్రదర్శనతో అపజయం ఎరుగకుండా టైటిల్ నెగ్గిన టీమిండియా



అండర్-19 క్రికెట్‌లో భారత యువ జట్టు మరోసారి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. హరారే వేదికగా జరిగిన ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లండ్‌పై 100 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. తద్వారా రికార్డుస్థాయిలో ఆరోసారి అండర్-19 ప్రపంచకప్‌ను ముద్దాడి చరిత్ర సృష్టించింది. తొలుత బ్యాటింగ్‌లో పరుగుల సునామీ సృష్టించి, ఆపై బౌలింగ్‌లో అద్భుతంగా రాణించి ఇంగ్లండ్‌ను ఆలౌట్ చేసింది.భారత్ నిర్దేశించిన 412 పరుగుల భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. బెన్ డాకిన్స్ (66), బెన్ మేయస్ (45) వేగంగా పరుగులు సాధించారు. అయితే, భారత బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను దెబ్బకొట్టారు. ఒక దశలో 177 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది. ఈ సమయంలో కాలెబ్ ఫల్కనర్ (67 బంతుల్లో 115) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 9 ఫోర్లు, 7 సిక్సర్లతో అద్భుత శతకం బాది ఒంటరి పోరాటం చేశాడు. అతనికి జేమ్స్ మింటో (28) నుంచి కొంత సహకారం లభించినా, అది గెలుపునకు సరిపోలేదు. భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో ఇంగ్లండ్ పోరాటం 40.2 ఓవర్లలో 311 పరుగుల వద్ద ముగిసింది. భారత బౌలర్లలో ఆర్ఎస్ అంబ్రీష్ 3 వికెట్లతో సత్తా చాటగా, కనిష్క్ చౌహాన్, దీపేష్ దేవేంద్రన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.అంతకుముందు, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టుకు ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 80 బంతుల్లో 15 ఫోర్లు, 15 భారీ సిక్సర్లతో ఏకంగా 175 పరుగులు చేసి ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతని ఇన్నింగ్స్‌తో భారత్ భారీ స్కోరుకు బలమైన పునాది పడింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే (53) బాధ్యతాయుతమైన అర్ధశతకంతో రాణించగా, వేదాంత్ త్రివేది (32), విహాన్ మల్హోత్రా (30), వికెట్ కీపర్ అభిగ్యాన్ కుండు (40) విలువైన పరుగులు జోడించారు. చివర్లో కనిష్క్ చౌహాన్ (20 బంతుల్లో 37 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 411 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఇంగ్లండ్ బౌలర్లలో జేమ్స్ మింటో 3 వికెట్లు తీశాడు.భారత్ గతంలో 2000, 2008, 2012, 2018, 2022లో అండర్-19 కప్ ను గెలిచింది. ఇప్పుడు రికార్డు స్థాయిలో ఆరోసారి కప్ సాధించి, అండర్-19 ప్రపంచకప్ చరిత్రలో తన తిరుగులేని ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకుంది. మ్యాచ్ అనంతరం భారత ఆటగాళ్లు త్రివర్ణ పతాకాలను చేతబూని మైదానంలో సంబరాలు జరుపుకున్నారు.

## వరల్డ్ రికార్డులు బద్దలుకొట్టిన వైభవ్

హరారే వేదికగా జరుగుతున్న అండర్-19 వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత యువ జట్టు బ్యాట్‌తో పెను తుఫాన్ సృష్టించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన తుది సమరంలో తొలుత బ్యాటింగ్ చేపట్టిన టీమిండియా మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి పెంచింది. ఫైనల్ మ్యాచ్ అనే ఒత్తిడిని ఏమాత్రం లెక్కచేయని భారత ఆటగాళ్లు స్కోర్ బోర్డు పరుగులు పెట్టేలా చేశారు. వచ్చిన వాళ్లు వచ్చినట్లు బాదుతూ.. మొత్తంగా 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయిన టీమిండియా 411 పరుగులు చేసింది. ఇంగ్లండ్ విజయం సాధించాలంటే 412 పరుగులు చేయాల్సిందే. ఈ మ్యాచ్‌కు అసలు హీరోగా నిలిచిన ఆటగాడు ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ. తొలి ఓవర్లలోనే ఫోర్లు, సిక్సర్లతో స్టేడియాన్ని హోరెత్తించిన వైభవ్ ఇంగ్లాండ్ బౌలింగ్ దాడిని పూర్తిగా చీల్చిచెండాడు. కేవలం 55 బంతుల్లోనే శతకం పూర్తి చేసి ఫైనల్ మ్యాచ్‌కు కావాల్సిన మజాను అందించాడు. శతకం తర్వాత కూడా ఆగకుండా మరో గేర్ వేసిన అతడు 25 బంతుల్లోనే 75 పరుగులు జోడించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. చివరకు క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగినా అతడి ఇన్నింగ్స్ మ్యాచ్ దిశను పూర్తిగా భారత్ వైపుకు తిప్పింది. వైభవ్ ఇన్నింగ్స్ గణాంకాలు చూస్తే ఏ స్థాయి విధ్వంసం జరిగిందో అర్థమవుతుంది.



## స్మృతి మంధానకు కోహ్లీ స్పెషల్ విషెస్




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఛాంపియన్‌గా నిలవడంతో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ హర్షం వ్యక్తం చేశాడు. అద్భుతమైన విజయం సాధించిన ఆర్సీబీ మహిళల జట్టుకు, మేనేజ్‌మెంట్‌కు విరాట్ శుభాకాంక్షలు తెలిపాడు. కెప్టెన్ స్మృతి మంధాన, ఆర్సీబీ జట్టును చూసి గర్వపడాలని అన్నాడు. రెండోసారి ఛాంపియన్‌గా నిలిచి ఆర్సీబీ పతాకాన్ని అత్యున్నత స్థానంలో ఎగురవేశారని అభినందించాడు. ఈ మేరకు సోషల్ మీడియా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ షేర్ చేశాడు.'రెండోసారి ఛాంపియన్‌గా నిలిచి ఆర్సీబీ పతాకాన్ని అత్యున్నత స్థానంలో ఎగురవేశారు. మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది. స్మృతి మంధాన, ఆర్సీబీ జట్టు, మేనేజ్‌మెంట్‌కు శుభాకాంక్షలు. ఈ విజయానికి మీరు నిజమైన అర్హులు. ఈ అద్భుతమై క్షణాలను ఆస్వాదించండి' అని విరాట్ కోహ్లీ ఆర్సీబీ ట్రోఫీ ఫొటోను షేర్ చేస్తూ రాసుకొచ్చాడు. మహిళల జట్టు నెగ్గడంతో విరాట్ పోస్టు పెట్టడంపై ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్‌లో తమ జట్టు కూడా ఇదే రిపీట్ చేయాలని ఆశిస్తున్నట్లు కామెంట్లు పెడుతున్నారు.ఈ ఫైనల్‌లో ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన (87 పరుగులు, 41 బంతుల్లో) సూపర్ ఇన్నింగ్స్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. అయితే మంధాన జ్వరంతో బాధపడుతూనే ఈ మ్యాచ్‌లో బరిలో దిగినట్లు ఆర్సీబీ కోచ్ మలోలన్ రంగరాజన్ తెలిపాడు. అనారోగ్యంగా ఉన్నప్పటికీ జట్టు కోసం బరిలో దిగడాన్ని ఆయన కొనియాడాడు. ఈ మేరకు మ్యాచ్ అనంతరం ప్రెస్‌మీట్‌లో రంగరాజన్ చెప్పాడు. 'ఫైనల్ మ్యాచ్‌లో మంధాన అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు మంధాన తీవ్రమైన ఫ్లూతో బాధ పడుతోంది. చాలా అనారోగ్యంగా ఉంది. కానీ ఆ ప్రభావం మ్యాచ్ మీద పడలేదు. దీని గురించి నేను ఆమెతో మాట్లాడినప్పుడు, 'ప్రాబ్లమ్ ఏం లేదు, నేను ఆడతాను' అని చెప్పింది. గత ఏడాది కాలంగా ఆమె మంచి ఫామ్‌లో ఉంది. అయిత ఆమె ఈ రోజు ఆడిన ఇన్నింగ్స్‌ను వర్ణించడానికి మాత్రం నాకు మాటలు చాలడం లేదు. మంచి టైమింగ్‌తో బ్యాటింగ్ చేసింది. వీలు చిక్కినప్పుడు ఎటాకింగ్ మోడ్‌లోకీ మారింది. బ్యాటింగ్‌లో ఆమె ఒక మేధావి. తన ఆటను, నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటుంది' అని రంగరాజన్ పేర్కొన్నాడు.

## ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు

**- టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్**

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా అమెరికాతో జరిగే తొలి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం ఇషాన్ కిషన్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడని తెలిపాడు. న్యూజిలాండ్, సౌతాఫ్రికాతోనే కాకుండా దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ ఇషాన్ కిషన్ సత్తా చాటాడని సూర్యకుమార్ యాదవ్ గుర్తు చేశాడు.న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబర్చిన సంగతి తెలిసిందే. తిలక్ వర్మ గైర్హాజరీలో తుది జట్టులో అవకాశం అందుకున్న ఇషాన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. న్యూజిలాండ్‌తో ఆఖరి టీ20లో శతకం బాదిన ఇషాన్ కిషన్.. సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లోనూ హాఫ్ సెంచరీతో రాణించి నిలకడను చాటుకున్నాడు. మరోవైపు న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో దారుణంగా విఫలమైన సంజూ శాంసన్ తుది జట్టులో చోటు కోల్పోయాడు.తిలక్ వర్మ రీఎంట్రీ ఇవ్వడంతో సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లో టీమిండియా మేనేజ్‌మెంట్ ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా ఆడించింది. మూడో స్థానంలో ఆడిన తిలక్ వర్మ కూడా మెరుగైన ప్రదర్శన చేశాడు. దాంతో సంజూ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికాతో మ్యాచ్ నేపథ్యంలో గురువారం మీడియాతో మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్‌ను ఓపెనింగ్ స్లాట్ గురించి ప్రశ్నించగా.. ఇషాన్ కిషన్ బరిలోకి దిగుతాడని చెప్పాడు. అతని దూకుడైన బ్యాటింగ్‌తో జట్టుకు ఎంతో ప్రయోజకరమవుతుందని అభిప్రాయపడ్డాడు.'గత కొన్ని మ్యాచ్‌ల్లో ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. దేశవాళీ క్రికెట్‌లోనూ సత్తా చాటాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ దూకుడుగా ఆడి తన జట్టును విజేతగా నిలబెట్టాడు. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఇషాన్ కిషన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. వార్మప్ మ్యాచ్‌లో మాత్రం ఓపెనర్‌గా వచ్చాడు. అతను ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా అదే దూకుడు కొనసాగించాలని కోరుకుంటున్నాను. ఏ స్థానంలో ఆడించినా.. తన జోరు కొనసాగిస్తాడని ఆశిస్తున్నా.'అని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో ముగిసిన టీ20 సిరీస్‌లో సంజూ శాంసన్ దారుణంగా విఫలమయ్యాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 46 పరుగులే చేశాడు. అత్యధిక స్కోరు 24 మాత్రమే. 2025 నుంచి టీ20ల్లో ఓపెనర్‌గా అతను 11 ఇన్నింగ్స్‌లలో 12.18 సగటుతో కేవలం 134 పరుగులు మాత్రమే సాధించాడు, అత్యధిక స్కోరు 37. మరోవైపు ఇషాన్ కిషన్..



## ఇంకోసారి ఆలోచించండి- లేదంటే భారీగా నష్టపోతాం

టీ20 వరల్డ్‌కప్‌లో భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించడంతో ఈ అంశం క్రీడావర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో తమ వైఖరి ఇదేనని పాక్ చెప్పినప్పటికీ, ఐసీసీ ఇంకా ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో సస్పెన్స్ కొనసాగుతోంది. అయితే దీనిపై శ్రీలంక క్రికెట్ బోర్డు (రూజ) స్పందించింది. భారత్‌తో మ్యాచ్ బాయ్‌కాట్ ఆలోచనను పునఃపరిశీలించాలని కోరుతూ ఓ లేఖ రాసినట్లు తెలిసింది. ఇలాంటి చర్యలు భారీగా ఆర్థిక నష్టాలకు దారితీయవచ్చని లేఖలో ఎస్ఎల్‌సీ పేర్కొంది.'ఈ టోర్నమెంట్‌ను నిర్వహించడానికి మా దేశం ఎంతో ఆసక్తిగా ఉంది. శ్రీలంకలో జరగనున్న అన్ని మ్యాచ్‌లకు సంబంధించి ఆతిథ్య ఏర్పాట్లు, భద్రతా సన్నాహాలు, టికెట్ల అమ్మకాలు ఇప్పటికే పూర్తయ్యాయి.



## టీమిండియాకు బిగ్ షాక్

### హర్షిత్ రాణా గాయంతో జట్టుకు దూరం

### రాణా స్థానంలో సిరాజ్‌ను ఎంపిక

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభానికి ముందే టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. యువ పేసర్ హర్షిత్ రాణా గాయంతో జట్టుకు దూరమైనట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లో హర్షిత్ రాణా మోకాలి నొప్పితో ఇబ్బంది పడ్డాడు. ఆ మ్యాచ్‌లో ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ చేసిన హర్షిత్ రాణా 16 పరుగులు ఇచ్చాడు. ఆ సమయంలోనూ రెండు సార్లు తన రనప్‌ను ఆపాడు.తన కుడి మోకాలిని పట్టుకుని తీవ్రమైన నొప్పితో మైదానాన్ని వీడాడు. ఆ తర్వాత మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టలేదు. అయితే హర్షిత్ రాణా కుడి మోకాలి జాయింట్‌లో సమస్య ఉన్నట్లు తెలుస్తోంది. స్కాన్లలోనూ ఆ విషయం వెల్లడైనట్లు జాతీయ మీడియా పేర్కొంది. వైద్యుల సూచన మేరకు హర్షిత్ రాణా మెటా టోర్నీ నుంచి తప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే హర్షిత్ రాణా గాయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.మెగా టోర్నీకి ముందు మీడియా సమావేశంలో పాల్గొన్న సూర్యకుమార్ యాదవ్‌ను హర్షిత్ రాణా గాయం గురించి ప్రశ్నించగా.. అవునని బదులిచ్చాడు. 'హర్షిత్ రాణా గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. ఆ విషయం మాకు ఈ రోజే తెలిసింది. ఒకవేళ హర్షిత్ రాణా జట్టుకు దూరమైతే.. అది మాకు పెద్ద నష్టం. మేం వేరే కాంబినేషన్లను ప్రయత్నిస్తాం. అయితే మా రిజర్వ్ బెంచ్ బలంగా ఉంది.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.హర్షిత్ రాణా స్థానంలో మహమ్మద్ సిరాజ్‌ను భారత సెలెక్టర్లు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. గత టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన జట్టులో సభ్యుడైన సిరాజ్, హర్షిత్ స్థానంలో జట్టుతో చేరడానికి ఇప్పటికే ముంబై చేరుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.





# అర్జున్ కూతురు హీరోయిన్‌గా సీతాపయనం

## ఈనెల 14న గ్రాండ్‌గా విడుదలకు సన్నాహాలు

యాక్షన్ కింగ్ అర్జున్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన విభిన్న కథా చిత్రం 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ద్వారా అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ వెండితెరకు కథానాయికగా పరిచయం అవుతుండటం విశేషం. నిరంజన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రలు పోషించగా, అర్జున్ స్వయంగా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనున్నారు. అలాగే ఆయన మేనల్లుడు, యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా కూడా ఈ మూవీలో స్పెషల్ కామియో రోల్‌లో కనిపించబోతున్నారు. ఈ సినిమాను ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది.ప్రస్తుతం అన్ని రకాల పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పటికే పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదలైన పాటలు, ఇతర కంటెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు నచ్చే హృద్యమైన అంశాలతో పాటు, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఈ చిత్రాన్ని అర్జున్ అద్భుతంగా తీర్చిదిద్దారు. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం మరియు హిందీ భాషల్లో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందింది. జి. బాలమురుగన్ సినిమాటోగ్రఫీ అందించగా, ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా పదునైన డైలాగ్స్ రాశారు. యాక్షన్ కింగ్ సినిమా అంటేనే ÷ట్స్ స్పెషల్‌గా ఉంటాయి కాబట్టి, ఈ చిత్రంలోని స్టంట్ సన్నివేశాలకు కిక్ యాస్ కాళీ కొరియోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వినూత్న ప్రచార కార్యక్రమాలతో ప్రేక్షకుల్లోకి వెళ్తున్న మేకర్స్, త్వరలోనే సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 14న ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న 'సీతా పయనం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.



# మైత్రీ మూవీ మేకర్స్‌తో నవీన్ పోలిశెట్టి చిత్రం

'అనగనగా ఒక రాజు' చిత్రంతో మొదటిసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ నవీన్ పోలిశెట్టి. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ విజయంతో నవీన్ పోలిశెట్టి తన కెరీర్‌లో తొలి వంద కోట్ల మైలురాయిని అందుకున్న నటుడిగా నిలిచారు. అయితే ఈ అద్భుతమైన విజయంతో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ నవీన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా తమ తదుపరి ప్రాజెక్ట్‌లో నవీన్ భాగమవుతుండడంతో ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ప్రకటించింది. అయితే మైత్రీ బ్యానర్‌లో రాబోతున్న ఈ చిత్రం ఎలా ఉండబోతుందని ప్రేక్షకులకు ఎదురుచూస్తున్నారు.


# 'ఇది భ్రమల ప్యాలెస్'

## క్యూట్ పిక్స్ షేర్ చేసిన రాశీ ఖన్నా



'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు సినీ ప్రేక్షకులకు పరిచయమైన రాశీ ఖన్నా తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. చివరిగా సిద్ధు జొన్నలగడ్డ సరసన 'తెలుసు కదా' చిత్రంలో కనిపించింది. ఈ సినిమాలో రాశీ ఖన్నాకు మంచి మార్కులు పడ్డాయి. ప్రస్తుతం ఆమె పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో నటిస్తోంది. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. మార్చి 26న ఈ సినిమా రిలీజ్ కాబోతోంది. ఈ సినిమాలో శ్రీలీల కూడా హీరోయిన్ గా నటిస్తోంది. మరోవైపు, రాశీ ఖన్నా తాజాగా ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేసిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో బ్లాక్ అవుట్ ఫిట్ తో, బ్లాక్ పెండెంట్ ఉన్న చైన్ తో రాశి బోల్డ్ గా కనిపిస్తోంది. ఈ ఫొటోలకు 'ఇది భ్రమల ప్యాలెస్' అంటూ క్యాప్షన్ పెట్టింది.

# సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో రాకాస




టాలీవుడ్ యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'రాకాస' ఇప్పుడు సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'మ్యాడ్' సినిమాతో యువ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించిన సంగీత్ శోభన్ ఈసారి ఫాంటసీ,హారర్ జానర్‌లో కొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రంలో 'ఆయ్' మూవీ ఫేమ్ నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుండగా, దర్శకురాలు మానస శర్మ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో, ఆమె నిర్మాణంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌పై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. యువతరానికి దగ్గరగా ఉండే కథలు, కొత్త కాన్సెప్ట్‌కి ప్రాధాన్యం ఇస్తూ నిహారిక నిర్మాణంలో వస్తున్న ప్రతి చిత్రం ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటోంది. ఇటీవల విడుదలైన 'రాకాస' టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫాంటసీ ఎలిమెంట్స్, హారర్ బ్యాక్‌డ్రాప్, కామెడీ టచ్ అన్నీ కలగలిపి వినోదభరితంగా టీజర్ ఉండటంతో సినిమాపై బజ్ ఒక్కసారిగా పెరిగింది. సోషల్ మీడియాలో కూడా ఈ టీజర్‌కు మంచి స్పందన లభించింది. అప్పటి నుంచి సినిమా రిలీజ్ ఎప్పుడన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'రాకాస' చిత్రాన్ని 2026 ఏప్రిల్ 3న సమ్మర్ కానుకగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పెషల్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. సమ్మర్ హాలిడే సీజన్‌ను టా÷-గ్గ్÷ట్ చేస్తూ వస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతను కూడా ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫాంటసీ, హారర్, హిలేరియస్ కామెడీ అంశాలతో ఫుల్ ఆన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం సంగీత్ శోభన్ కెరీర్‌లో మరో ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందా అనే ఆసక్తి నెలకొంది. విభిన్న జానర్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో తెలుసుకోవాలంటే ఏప్రిల్ వరకు వేచి చూడాల్సిందే.

-----------

# శ్రీవిష్ణు 'మృత్యుంజయ' విడుదల తేదీ ఖరారు




విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరించే హీరో శ్రీవిష్ణు నటిస్తున్న కొత్త థ్రిల్లర్ మూవీ 'మృత్యుంజయ' విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాను ఈ ఏడాది ఫిబ్రవరి 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంలో రెబా జాన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

ఈ సందర్భంగా శ్రీవిష్ణు తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో రిలీజ్ డేట్ పోస్టర్‌ను పంచుకున్నారు. "ఫిబ్రవరి 27న 'మృత్యుంజయ' థియేటర్లలో మీ హృదయాలను గెలుచుకోవడానికి వస్తోంది. ఈ థ్రిల్లింగ్ కథతో మిమ్మల్ని కలుస్తాను" అని రాసుకొచ్చారు. హీరోయిన్ రెబా జాన్ కూడా పోస్టర్ షేర్ చేస్తూ, "ప్రతి సమాధానం మరో ప్రాణాంతకమైన ప్రశ్నను లేవనెత్తుతుంది. ఫిబ్రవరి 27న 'మృత్యుంజయ' సినిమా హాళ్లలోకి వస్తోంది" అని పేర్కొన్నారు.

హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై మొదటి నుంచి మంచి అంచనాలు ఉన్నాయి. గతేడాది విడుదలైన టైటిల్ టీజర్, సినిమా ఒక ఆసక్తికరమైన క్రైమ్ థ్రిల్లర్ అని స్పష్టం చేసింది. ఇందులో రెబా జాన్ ఒక పోలీస్ అధికారి పాత్రలో నటిస్తుండగా, శ్రీవిష్ణు పాత్రపై సస్పెన్స్ కొనసాగుతోంది. టీజర్‌లోని కొన్ని విజువల్స్ ఆధారంగా అతను జైలులో ఖైదీగా కనిపించవచ్చని ప్రేక్షకులు అంచనా వేస్తున్నారు.

ఈ సినిమాను సందీప్ గున్నం, వినయ్ చిలకపాటి నిర్మిస్తుండగా, రమ్య గున్నం సమర్పిస్తున్నారు. కాలభైరవ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. విద్యాసాగర్ ని నివా టో గ్రా ష్ ర్ గా

# 11న ఓటిటిలోకి అనగనగా ఒక రాజు




ఈ ఏడాది సంక్రాంతికి థియేటర్లలో విడుదలైన సినిమాల్లో 'అనగనగా ఒక రాజు' ఒకటి. ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ ఖరారైంది. ఈనెల 11 నుంచి 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ కానుంది. గోదావరి నేపథ్యంతో కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన 'అనగనగా ఒక రాజు' పండగ సినిమా అనిపించుకుంది. తన కామెడీ టైమింగ్ ఎలాంటిదో హీరో నవీన్ పొలిశెట్టి ఈ చిత్రంతో మరోసారి నిరూపించారు. ఆయనకు జోడీగా నటించిన మీనాక్షీ చౌదరి అందం, అభినయంతో ఆకట్టుకున్నారు. ఈ మూవీలో చమ్మక్ చంద్ర, 'సంక్రాంతికి వస్తున్నాం' ఫేమ్ బుల్లిరాజు, రావు రమేశ్ తదితరులు సందడి చేశారు. దర్శకుడు మారి తెరకెక్కించిన ఈ సినిమా జనవరి 14న విడుదలైన సంగతి తెలిసిందే. రూ.100? కోట్లు కలెక్ట్ చేసిన సందర్భంగా.. హీరో నవీన్‌కు ప్రొడ్యూసర్ నవీన్ ఎర్నేని తాజాగా కంగ్రాట్స్ చెప్పారు. తమ కాంబినేషన్‌లో మరో మూవీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా అని తెలిపారు. గౌరవపురం జమీందార్ గోపరాజు మనవడు రాజు (నవీన్ పొలిశెట్టి). జమీందార్ మనవడు అనే పేరు తప్ప ఆస్తులేమీ మిగలకపోవడంతో ఆర్థిక కష్టాలతో సతమతమవుతూ, పగటి కలలు కంటూ కాలం గడుపుతుంటాడు. బాగా డబ్బున్న కుటుంబానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే జీవితంలో స్థిరపడిపోవచ్చనే నిర్ణయానికొస్తాడు. చారులత (మీనాక్షి)ని చూశాక ఆమే తన రాణి అయితే కష్టాలన్నీ గట్టెక్కేయొచ్చని భావించి, ఆమె మనసుని గెలచుకోవాలని రంగంలోకి దిగుతాడు. మరి, చారులత మనసుని ఎలా గెలిచాడు? ఆమె జీవితంలోకి వచ్చాక రాజు కష్టాలు తొలగిపోయాయా? రాజు రాజకీయాల్లోకి అడుగుపెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చింది? అన్నదే మిగతా కథ.